www.aksharadarbar.com
బుధవారం 07, ఆగస్టు 2024

అక్షర దర్బార్

voice of the people

తెలుగు దినపత్రిక వరంగల్ | సంపుటి :02 | సంచిక :157 | పేజీలు : 05 | వెల : 05

రైతు రుణమాఫీ దేశానికే రోల్ మోడల్

- కాంగ్రెస్ ప్రభుత్వం మాట నిలుపుకుంది
- భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

03

పర్సంటేజీల ప్రవాహం!



- గోదావరిపై తుపాకుల గూడెం వద్ద సమ్మక్క సాగర్ నిర్మాణం
- దీని కోసం ఇప్పటివరకు సుమారు రూ.2 వేల కోట్ల చెల్లింపులు
- ఇన్వెస్టిగేషన్ మొదలైనప్పటి నుంచి బ్యారేజీ పూర్తయ్యే వరకు పర్యవేక్షణలో ఒకే అధికారిది కీలకపాత్ర
- కింది స్థాయి ఇంజినీర్లు, స్టాఫ్ ను పక్కన పెట్టి అన్నీ తానై ఆల్ ఇన్ వన్ గా వ్యవహరిస్తున్న సదరు అధికారి
- వన్ పర్సంటేజీ లెక్కేసినా రూ.2వేల కోట్ల చెల్లింపు ద్వారా రూ.20 కోట్లు
- డివిజన్ లో ఇతర పనుల ద్వారానూ దశాబ్దం నుంచి పర్సంటేజీల రూపంలో వసూళ్ల పర్వం
- గోదావరి సాక్షిగా అడ్డూ అదుపు లేకుండా సాగుతున్న ఆయన అక్రమ సంపాదన

ప్రతిష్టాత్మకమైన జె చొక్కారావు దేవాదుల ఎత్తిపోతల ప్రాజెక్టు నిర్వహణ కోసం ప్రభుత్వం గోదావరి నదిపై ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలంలోని తుపాకులగూడెం గ్రామం వద్ద సమ్మక్క సాగర్ బ్యారేజీ నిర్మాణం చేపట్టింది. బ్యారేజ్ నిర్మాణం ఇప్పటి వరకు సుమారు రూ.2 వేల కోట్లు ఖర్చు చేశారు. అయితే ఈ బ్యారేజీ నిర్మాణం కోసం కంతనపల్లి వద్ద ఇన్వెస్టిగేషన్ మొదలైనప్పటి నుంచి తుపాకులగూడెం వద్ద సమ్మక్క సాగర్ నిర్మాణం పూర్తయ్యే వరకు ఇక్కడ పనుల పర్యవేక్షణలో నీటిపారుదల శాఖ నుంచి ఒక ఉన్నతాధికారే కీలక పాత్ర పోషించటం విశేషం. ఆయన పదేళ్ల నుంచి ఇరిగేషన్ లోని ఓ డివిజన్ తరపున స్థానికంగా విధులు నిర్వహిస్తున్నారు. అన్నీ తానై ఆల్ ఇన్ వన్ గా వ్యవహరిస్తున్న సదరు అధికారి పర్యవేక్షణలో ఈ సమ్మక్క సాగర్ బ్యారేజీ పనులు చేసిన నిర్మాణ సంస్థకు చెల్లించిన సుమారు రూ.రెండు వేల కోట్ల బిల్లు మొత్తంపై వన్ పర్సంటేజీ లెక్కేసినా అక్షరాల రూ.20 కోట్లు. జరిగిన పనుల కంటే అదనంగా చెల్లించిన పేమెంట్స్ ను పక్కన పెడితే సమ్మక్క సాగర్ తో పాటు ఇలా దశాబ్దం నుంచి ఇక్కడ తన డివిజన్ పరిధిలో జరిగిన రూ.వందల కోట్ల ఇరిగేషన్ పనులకు బిల్లుల చెల్లింపు ద్వారా ఈయన పర్సంటేజీల రూపంలో ఎంత డబ్బు కూడబెట్టి ఉంటారనేది ప్రస్తుతం నీటిపారుదల శాఖలో ఆసక్తికర చర్చనీయాంశమైంది. శాఖలోని ఉన్నతస్థాయి అధికారుల ఆశీస్సులతో ఈ నిర్వాహక అధికారి అక్రమ సంపాదన గోదావరి సాక్షిగా ప్రవాహంలా సాగుతోంది. – అక్షర దర్బార్, నిఘా విభాగం

నీటి పారుదల శాఖలో జగడ్ 'లీలలు'

03

అమ్మో మంథని రోడ్డా..

- గజానికో బురద గుంట
- ఆ మార్గంలో ప్రయాణించాలంటే జంకుతున్న ప్రజలు
- కాటారం పత్తిమిల్లు వద్ద గజానికో బురద గుంత
- నిత్యం ట్రాఫిక్‌జాం తో పాటు ప్రమాదాల బారిన పడుతున్న ప్రజలు
- తూతూ మంత్రంగా పనులు చేసి చేతులు దులుపుకున్న కాంట్రాక్టర్లు

03

03

తెలంగాణకు మరో పెట్టుబడి

- రేవంత్‌రెడ్డితో చార్లెస్ స్క్వాబ్ కంపెనీ ప్రతినిధుల భేటీ
- హైదరాబాద్‌లో టెక్నాలజీ డెవలప్‌మెంట్ సెంటర్..
- బిజీబిజీగా సీఎం అమెరికా టూర్

బుద్ధదేవ్ భట్టాచార్య కన్నుమూత

03

- అనారోగ్యంతో తుదిశ్వాస విడిచిన కమ్యూనిస్టు దిగ్గజం
- 2000 నుంచి 2011 వరకు బెంగాల్ సీఎంగా బాధ్యతలు
- రెండుసార్లు పార్టీని అధికారంలోకి తీసుకొచ్చిన ఘనత
- బుద్ధదేవ్ మరణంపై ప్రముఖుల విచారం

అక్షర దర్బార్ voice of the people తెలుగు దినపత్రిక

పర్సంటేజీల ప్రవాహం!

నీటి పారుదల శాఖలో జగడ్ 'లీలలు'

- గోదావరిపై తుపాకుల గూడెం వద్ద సమ్మక్క సాగర్ నిర్మాణం
- దీని కోసం ఇప్పటివరకు సుమారు రూ.2 వేల కోట్ల చెల్లింపులు
- ఇన్వెస్టిగేషన్ మొదలైనప్పటి నుంచి బ్యారేజీ పూర్తయ్యే వరకు పర్యవేక్షణలో ఒకే అధికారిది కీలకపాత్ర
- కింది స్థాయి ఇంజనీర్లు, స్టాఫ్ ను పక్కన పెట్టి అన్నీ తానై ఆల్ ఇన్ వన్ గా వ్యవహరిస్తున్న సదరు అధికారి
- వన్ పర్సంటేజీ లెక్కేసినా రూ.2వేల కోట్ల చెల్లింపు ద్వారా రూ.20 కోట్లు
- డివిజన్ లో ఇతర పనుల ద్వారానూ దశాబ్దం నుంచి పర్సంటేజీల రూపంలో వసూళ్లపర్వం
- గోదావరి సాక్షిగా అడ్డూ అదుపు లేకుండ సాగుతున్న ఆయన అక్రమ సంపాదన

అక్షర దర్బార్, నిఘా విభాగం: ప్రతిష్టాత్మకమైన జె చొక్కారావు దేవాదుల ఎత్తిపోతల ప్రాజెక్టు నిర్వహణ కోసం ప్రభుత్వం గోదావరి నదిపై ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలంలోని తుపాకులగూడెం గ్రామం వద్ద సమ్మక్క సాగర్ బ్యారేజీ నిర్మాణం చేపట్టింది. మొదట గోదావరిపై తుపాకులగూడెం సమీపంలో గల కంతనపల్లి గ్రామం వద్ద పీవీ నరసింహారావు కంతనపల్లి సుజల స్రవంతి ప్రాజెక్టు పేరుతో ఈ బ్యారేజి నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టింది. 22.5 టీఎంసీల నిలువ సామర్థ్యంతో ఈ బ్యారేజీ నిర్మించాలని భావించింది. ఇందుకోసం రూ.10,409 కోట్లు కేటాయించింది. తర్వాత రీ– ఇంజనీరింగ్ ప్రక్రియలో బ్యారేజీ స్థలాన్ని తుపాకులగూడెం గ్రామం వద్దకు మార్చింది. సమ్మక్క సాగర్ పేరుతో తుపాకులగూడెం వద్ద 6.94 టీఎంసీల సామర్థ్యంతో దేవాదుల, ఎస్సారెస్పీ ఆయకట్టు స్థిరీకరణ కోసం సమ్మక్క సాగర్ నిర్మాణానికి పూనుకుంది. ఇక్కడ 240 మెగావాట్ల జల విద్యుత్ ఉత్పత్తికి కూడా ప్రతిపాదించింది. సమ్మక్క సాగర్ బ్యారేజీ పనులు దాదాపు పూర్తయినట్లు ఇరిగేషన్ అధికారులు ప్రకటించారు. ఈ సమ్మక్క సాగర్ నిర్మాణ పనుల కోసం ఇప్పటివరకు సుమారు రూ.2 వేల కోట్లు ఖర్చు చేసినట్లు ఇటీవల జరిగిన ఓ సమావేశంలో వెల్లడించారు. అయితే ఈ బ్యారేజీ నిర్మాణం కోసం కంతనపల్లి వద్ద ఇన్వెస్టిగేషన్ మొదలైనప్పటి నుంచి తుపాకులగూడెం వద్ద సమ్మక్క సాగర్ నిర్మాణం పూర్తయ్యే వరకు ఇక్కడ పనుల పర్యవేక్షణలో నీటిపారుదల శాఖ నుంచి ఒక ఉన్నతాధికారే కీలక పాత్ర పోషించటం విశేషం. ఆయన పదేళ్ల నుంచి ఇరిగేషన్ లోని ఓ డివిజన్ తరపున స్థానికంగా విధులు నిర్వహిస్తున్నారు. అన్నీ తానై ఆల్ ఇన్ వన్ గా వ్యవహరిస్తున్న సదరు అధికారి పర్యవేక్షణలో ఈ సమ్మక్క సాగర్ బ్యారేజీ పనులు చేసిన నిర్మాణ సంస్థకు చెల్లించిన సుమారు రూ.రెండు వేల కోట్ల బిల్లు మొత్తంపై వన్ పర్సంటేజీ లెక్కేసినా అక్షరాల రూ.20

కోట్లు. జరిగిన పనుల కంటే అదనంగా చెల్లించిన పేమెంట్స్ ను పక్కన పెడితే సమ్మక్క సాగర్ తో పాటు ఇలా దశాబ్దం నుంచి ఇక్కడ తన డివిజన్ పరిధిలో జరిగిన రూ.వందల కోట్ల ఇరిగేషన్ పనులకు బిల్లుల చెల్లింపు ద్వారా ఈయన పర్సంటేజీల రూపంలో ఎంత డబ్బు కూడబెట్టి ఉంటారనేది ప్రస్తుతం నీటిపారుదల శాఖలో ఆసక్తికర చర్చనీయాంశమైంది. శాఖలోని ఉన్నతస్థాయి అధికారుల ఆశీస్సులతో ఈ నిర్వాహక అధికారి అక్రమ సంపాదన గోదావరి సాక్షిగా ప్రవాహంలా సాగుతుంది.

– సాధారణంగా పర్సంటేజీ ఇలా..

ఇరిగేషన్ డిపార్ట్ మెంట్ లో నిర్మాణ సంస్థలు, కాంట్రాక్టర్లకు బిల్లుల చెల్లింపు ద్వారా ఇంజనీర్లు పర్సంటేజీ రూపంలో డబ్బు తీసుకుంటున్నట్లు ప్రచారంలో ఉంది. నీటిపారుదల శాఖలో అయితే ఈ పర్సంటేజీ ప్రాజెక్టులకు ఒక లెక్క, ఇతర పనులైతే మరో లెక్క అమల్లో ఉన్నట్లు శాఖలో చెప్పుకుంటున్నారు. విశ్వసనీయ సమాచారం ప్రకారం.. ఉదాహరణకు సమ్మక్క సాగర్ వంటి ప్రాజెక్టు పనులకు సంబంధించి బిల్లు చెల్లింపు మొత్తంపై ఇరిగేషన్ ఇంజనీర్లలో అసిస్టెంట్ ఇంజనీరు (ఏఈ) పాయింట్ 5, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (డీఈఈ) పాయింట్ 4, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఈఈ) పాయింట్ 2 పర్సంటేజీ తీసుకుంటున్నట్లు తెలిసింది. ఇదే శాఖలో ఇతర పనులకైతే ఈ పర్సంటేజీ బిల్లు చెల్లింపు మొత్తంపై కొంత ఎక్కువగా ఉంటుంది. అయితే నీటిపారుదల శాఖలో ములుగు జిల్లాలోని ఏటూరునాగారం ప్రాంతంలో సుదీర్ఘకాలంగా 10 ఏళ్ల నుంచి పనిచేస్తున్న ఇరిగేషన్ ఉన్నతాధికారి తన డివిజన్ లోని కిందిస్థాయి ఇంజనీర్లు, సిబ్బందిని పూర్తిగా పక్కన పెట్టి అన్నీ తానే అనే రీతిలో పనుల పర్యవేక్షణ, బిల్లు చెల్లింపులు నిర్వహిస్తున్నట్లు సమాచారం. ఈ క్రమంలో పనుల బిల్లుల చెల్లింపులకు మొత్తంపై ఏఈ, డీఈలకు వచ్చే పర్సంటేజీని కూడా ఆయనే నొక్కేస్తున్నట్లు తెలిసింది. ఈ లెక్కన చెల్లింపుల మొత్తంపై వన్ పర్సెంట్ కు తగ్గకుండా ఆయన నిర్మాణ సంస్థలు, కాంట్రాక్టర్ల నుంచి పర్సంటేజీ డబ్బు తీసుకుంటున్నట్లు సమాచారం.

– సిస్టమ్ నిర్వీర్యం

సదరు అధికారి శాఖలో ఉన్నత స్థాయి అధికారుల అండదండలు ఉండటంతో తాను పనిచేస్తున్న డివిజన్ లో ఇరిగేషన్ సిస్టమ్ పూర్తిగా నిర్వీర్యం చేసినట్లు తెలుస్తుంది. ప్రభుత్వ విధానం ప్రకారం ఇరిగేషన్ శాఖలో జరిగిన పనులకు సంబంధించి ఎంబీలో ఏఈ రికార్డ్ చేస్తే డీఈఈ చెక్ మేజర్ చేయగా డివిజన్ ఆఫీసులోని డ్రాయింగ్ బ్రాంచ్ స్టాఫ్ స్క్రూటీని జరిపిన తర్వాత అకౌంట్ బ్రాంచ్ పాస్ ఆర్డర్ వేసి చెల్లింపుల కోసం పంపాల్సి ఉంటుంది. ఇవన్నీ ఏమీ లేకుండా పనులు చేస్తున్న నిర్మాణ సంస్థలు, కాంట్రాక్టర్ల ఇంజనీర్లు నమోదు చేసిన ఎంబీలను నేరుగా ఆయనే పాస్ ఆర్డర్ ద్వారా బిల్లు చెల్లింపులకు పంపిస్తుండటం ఇక్కడ ఈ డివిజన్ లో కొనసాగుతుంది. తద్వారా కిందిస్థాయి ఇంజనీర్లు, సిబ్బందికి పర్సంటేజీ, ఇతర రూపంలో లభించే డబ్బును కూడా అతనినే మింగేస్తూ అందిన కాడికి అక్రమంగా పెద్ద మొత్తంలో డబ్బు కూడబెడుతుండటం శాఖలో హాట్ టాపిక్ గా మారింది. ఆంధ్ర ప్రాంతానికి చెందిన ఈ అధికారి డిపార్ట్ మెంట్ లో ఇక్కడ తెలంగాణ వాదం, తెలంగాణ వాదులు అంటేనే చిన్న చూపు చూస్తారనే పేరు కూడా ఉంది. అంతే కాదు దశాబ్ద కాలంగా తెలంగాణలో ఇక్కడ పర్సంటేజీ రూపంలో వరదలా వస్తున్న అక్రమ సంపాదనను తెలంగాణ నుంచి తీసుకెళ్లి ఆయన ఆంధ్రాలో విజయవాడ కేంద్రంగా భారీ పెట్టుబడులు పెడుతున్నట్లు సమాచారం. శాఖలో ఈయన తీరు, వేధింపులను భరించలేని కొందరు అవినీతి చిట్టాను ఆధారాలు సహా తాజాగా ప్రభుత్వ నిఘా వర్గాలకు అందజేసినట్లు తెలుస్తోంది.

బుద్ధదేవ్ భట్టాచార్య కన్నుమూత

- అనారోగ్యంతో తుదిశ్వాస విడిచిన కమ్యూనిస్టు దిగ్గజం
- 2000 నుంచి 2011 వరకు బెంగాల్ సీఎంగా బాధ్యతలు
- రెండుసార్లు పార్టీని అధికారంలోకి తీసుకొచ్చిన ఘనత
- బుద్ధదేవ్ మరణంపై ప్రముఖుల విచారం

అక్షర దర్బార్, కోల్‌కతా: కమ్యూనిస్ట్ యోధుడు, పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి బుద్ధదేవ్ భట్టాచార్య (80) కన్నుమూశారు. కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన గురువారం ఉదయం తన నివాసంలో తుదిశ్వాస విడిచారు. శ్వాసకోస సమస్యతో తరుచూ అస్వస్థతకు గురై ఆస్పత్రిలో చేరుతున్న బుద్ధదేవ్.. గతేడాది న్యూమోనియా బారినపడి వెంటిలేటర్‌పై చికిత్స తీసుకున్నారు. వైద్యుల ప్రయత్నాలు ఫలించి కోలుకుని, ఆరోగ్యంగా ఇంటికి చేరుకున్నారు. అప్పటి నుంచి ఇంటికే పరిమితమయ్యారు. బుద్ధదేవ్‌కు భార్య మీనా, కుమారుడు సుచేతన్ ఉన్నారు. 1944లో జన్మించిన బుద్ధదేవ్ భట్టాచార్య.. కోల్‌కతా ప్రెసిడెన్సీ కాలేజీలో విద్యాభ్యాసం పూర్తిచేశారు. కొద్ది రోజులపాటు ఉపాధ్యాయుడిగా పనిచేసిన అనంతరం 1966 కమ్యూనిస్ట్ పార్టీ సభ్యత్వం తీసుకున్నారు. బెంగాల్‌లో జరిగిన ఆహార ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్నారు. 1972లో సీపీఐ (ఎం) రాష్ట్ర కమిటీ సభ్యుడిగా.. 1982లో పార్టీ సెక్రెటరీగా నియమితులయ్యారు. మొదటిసారి 1977 ఎన్నికల్లో కాషీపూర్ – బెల్గచియా స్థానం నుంచి ఎమ్మెల్యేగా విజయం సాధించి అసెంబ్లీలో అడుగుపెట్టారు. అదే ఎన్నికల్లో కాంగ్రెస్ పాలన ముగిసి కమ్యూనిస్ట్‌లు అధికారంలోకి వచ్చారు. ఎమ్మెల్యేగా గెలిచిన తొలిసారే మంత్రి పదవి చేపట్టారు.

తెలంగాణకు మరో పెట్టుబడి

రేవంత్‌రెడ్డితో చార్లెస్ స్క్వాబ్ కంపెనీ ప్రతినిధుల భేటీ

హైదరాబాద్‌లో టెక్నాలజీ డెవలప్‌మెంట్ సెంటర్..

బిజీబిజీగా సీఎం అమెరికా టూర్

హైదరాబాద్, అక్షరదర్బార్ : తెలంగాణకు పెట్టుబడులే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమెరికా పర్యటన సాగుతోంది. ఇప్పటికే పలు కంపెనీల ప్రతినిధులతో రేవంత్ బృందం భేటీ అయ్యింది. తాజాగా ఫైనాన్షియల్ సర్వీసెస్‌లో ప్రపంచంలో పేరొందిన చార్లెస్ స్క్వాబ్ కంపెనీ ప్రతినిధులతో ముఖ్యమంత్రి చర్చలు నిర్వహించారు. ఈ సందర్భంగా చార్లెస్ స్క్వాబ్ కంపెనీ హైదరాబాద్‌లో టెక్నాలజీ డెవలప్‌మెంట్ సెంటర్ ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించింది. భారత్‌లోనే ఈ కంపెనీ నెలకొల్పే మొదటి సెంటర్ ఇదే కావటం విశేషం. అమెరికా పర్యటనలో భాగంగా డల్లాస్‌లో రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్‌బాబుతో కంపెనీ సీనియర్ ఎగ్జిక్యూటివ్‌లు డెన్నిస్ హోవార్డ్, రామ బొక్కా సారథ్యంలో ప్రతినిధులు చర్చలు జరిపారు. ఈ సందర్భంగా టెక్నాలజీ అండ్ డెవెలప్‌మెంట్ సెంటర్ ఏర్పాటుపై కీలక నిర్ణయాన్ని వెల్లడించారు. హైదరాబాద్‌లో ఈ కేంద్రం ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం తగిన సహకారం అందిస్తుందని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. కంపెనీ కార్యకలాపాలను వేగవంతం చేసేందుకు అవసరమైన మార్గదర్శనం చేస్తామని చెప్పారు. తమ కంపెనీ విస్తరణకు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతుకు కంపెనీ ప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు. త్వరలోనే తమ ప్రతినిధి బృందాన్ని హైదరాబాద్‌కు పంపించనున్నట్లు తెలిపింది. ఈ కంపెనీ విస్తరణతో ఆర్థిక సేవల రంగంలోనూ హైదరాబాద్ ప్రపంచం దృష్టిని ఆకర్షించనుంది.

ర్యాగింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు

వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

అక్షరదర్బార్, హనుమకొండ: కాలేజీల్లో విద్యార్థులు ర్యాగింగ్ లాంటి విష సంస్కృతికి పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా విద్యార్థులకు సూచించారు. నూతనంగా ఉన్నత విద్యా సంవత్సరం ప్రారంభమవుతున్న వేళ కళాశాల్లో ర్యాగింగ్ భూతాన్ని కట్టడి చేయాలనే లక్ష్యంతో ర్యాగింగ్‌పై విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ సీపీ గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. విద్యార్థుల భవిష్యత్‌ను నిర్మించడంలో కళాశాల క్యాపంస్ కీలక పాత్ర పోషిస్తుందని, అలాంటి విద్యార్థి భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకుని కళాశాల విద్యార్థుల మధ్య స్నేహపూరిత వాతావరణం ఉండే విధంగా చూసుకోవాలన్నారు. సీనియర్లు, జూనియర్లు అని కాకుండా సీనియర్లు జూనియర్లకు మార్గదర్శకులుగా వ్యవహరిస్తూ స్నేహితులుగా పెద్దన్న పాత్ర పోషిస్తూ జూనియర్లకు మార్గదర్శకంగా ఉండాలన్నారు. ర్యాగింగ్ అత్యంత అమానుష చర్యని, తోటి

విద్యార్థులతో అసభ్యంగా ప్రవర్తించడం, వారిని ఇబ్బందులకు గురి చేయడం మంచి విద్యార్థి లక్ష్యం కాదన్నారు. ర్యాగింగ్ లాంటి కేసుల్లో ఇరుక్కుంటే వారి బంగారు భవిష్యత్తు కోల్పోతారని హెచ్చరించారు. కళాశాలల్లో ర్యాగింగ్‌కు పాల్పడితే తక్షణమే డయల్ 100 నంబర్ సమాచారం అందించాలని సీపీ విద్యార్థులకు సూచించారు.

సీపీని కలిసిన పోలీస్ అధికారులు

వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో రెండు రోజుల క్రితం ధర్మసాగర్, స్టేషన్ ఘన్ పూర్ పోలీస్ స్టేషన్లలో నూతన ఇన్స్ స్పెక్టర్లుగా బాధ్యతలు చేపట్టిన ప్రవీణ్ కుమార్, వేణుతోపాటు ఐటీ కోర్ విభాగం ఇన్స్ స్పెక్టర్ శ్రీనివాస్, పర్వతగిరి పోలీస్ స్టేషన్ ఎస్సైగా విధుల్లో చేరిన ప్రవీణ్ గురువారం వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝాను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పాగుచ్ఛాలను అందజేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ నీతి నిజాయితీతో విధులు నిర్వహిస్తూ, ప్రజలకు సేవలు అందించాలని సూచించారు.

సీనియర్ ఐపీఎస్‌లకు పదోన్నతి

ఐదుగురు ఆఫీసర్లకు డీజీపీ హోదా

అక్షర దర్బార్, హైదరాబాద్: తెలంగాణ పోలీస్ శాఖలో సీనియర్ ఐపీఎస్ అధికారులకు ప్రమోషన్లు దక్కాయి. హైదరాబాద్ సీపీ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి సహా.. మరో ఐదుగురు అధికారులు డీజీపీలుగా ప్రమోషన్ పొందారు. డీజీపీలుగా కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి, శివధర్ రెడ్డి, సౌమ్య మిశ్రా, శిఖా గోయల్, అభిలాష బిస్తీలకు ఉద్యోగన్నతి లభించింది. కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి డీజీగా.. హైదరాబాద్ నగర సీపీగా కొనసాగనున్నారు. ఇంటెలిజెన్స్ డీజీగా శివధర్ రెడ్డి, సీఐడీ డీజీగా షిఖా గోయల్, జైళ్లశాఖ డీజీగా సౌమ్య మిశ్రా, తెలంగాణ పోలీస్ అకాడమీ డైరెక్టర్‌గా అభిలాష బిస్త డీజీ హోదాలో కొనసాగనున్నారు. ఈమేరకు డీజీపీ జితేందర్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు.

మా బంధం.. సేవ సంబంధం..!!

6/58 సీఆర్పీఎఫ్ బెటాలియన్ అసిస్టెంట్ కమాండెంట్ సంజయ్ కుమార్

అక్షర దర్బార్,కాటారం : దేశం నలుమూలల్లో దేశసేవ కోసం పనిచేస్తున్న సీఆర్పీఎఫ్ జవాన్లకు భాషతో సంబంధముండదని మా బంధం సేవ సంబంధమని 6/58 బెటాలియన్ అసిస్టెంట్ కమాండెంట్ సంజయ్ కుమార్ అన్నారు. గురువారం కాటారం మండల కేంద్రంలోని అయ్యప్ప స్వామి దేవాలయంలో సీఆర్పీఎఫ్ ఆధ్వర్యంలో జరిగిన సివిక్ యాక్షన్ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. శాంతి భద్రతలు పరిరక్షించడమే కాకుండా సేవా కార్యక్రమాలను నిర్వహించడంలోనూ సీఆర్పీఎఫ్ ఎప్పుడూ ముందుంటుందని అన్నారు. ప్రజలందరూ సహకరించాలని సంజయ్ కుమార్ కోరారు. అనంతరం సివిక్ యాక్షన్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు క్రీడా సామాగ్రితో పాటు సైకిళ్లు, మహిళలకు కుట్టు మిషన్లు, కాటారం ప్రైమరీ హాస్పిటల్ ,ప్రాథమిక పాఠశాలలకు వాటర్ ట్యాంక్‌లు అందజేశారు. కార్యక్రమంలో సీఆర్పీఎఫ్ ఇన్ స్పెక్టర్ వీర్పాల్ సింగ్, సబ్ ఇన్ స్పెక్టర్ మీనా, జవాన్లు మనోహర్, హన్మంత్ రెడ్డి, గణేశ్ పాల్గొన్నారు.

విద్యార్థినికి సైకిల్ అందజేస్తున్న సీఆర్పీఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ సంజయ్ కుమార్..

ర్యాగింగ్‌తో భవిష్యత్ నాశనం చేసుకోవద్దు

- ర్యాగింగ్ కు పాల్పడితే కఠిన చర్యలు
- భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే

అక్షర దర్బార్, భూపాలపల్లి: ర్యాగింగ్‌కు పాల్పడి విద్యార్థులు బంగారు జీవితాన్ని నాశనం చేసుకోవద్దని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. ర్యాగింగ్ చేయడం నేరమని, ఎవరైనా ర్యాగింగ్‌కు పాల్పడితే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులు సీనియర్స్, జూనియర్స్ అనే తేడా లేకుండా స్నేహ పూర్వకంగా కలిసి మెలిసి విద్యనభ్యసించాలని సూచించారు. ర్యాగింగ్ లాంటి కేసుల్లో ఇరుక్కుంటే బంగారు భవిష్యత్తు కోల్పోతారని, వ్యసనాలకు బానిసై విద్యార్థులు తమ భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని కోరారు. తల్లిదండ్రులు మీపై పెట్టుకున్న నమ్మ కాన్ని వమ్ము చేయకుండా కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని ఎస్పీ సూచించారు. ర్యాగింగ్, ఈవ్ టీజింగ్ చేస్తూ దోషులుగా నిలవద్దని కిరణ్ ఖరే కోరారు. ర్యాగింగ్ కు పాల్పడే వారి వివరాలను డయల్ 100కు తెలియజేసి పోలీసు సహాయం పొందాలని ఎస్పీ పేర్కొన్నారు. విద్యా సంవత్సరం ప్రారంభమైందని, అన్ని విద్యాసంస్థల్లో యాంటీ ర్యాగింగ్ అవగాహన సదస్సులు జిల్లా పోలీసులు నిర్వహిస్తున్నారని, యాంటీ ర్యాగింగ్ కమిటీలనూ ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు. యాజమాన్యాలు విద్యార్థుల అలవాట్లను, నడవడికను గమనించాలని పేర్కొన్నారు. ర్యాగింగ్ చేస్తే చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని, సీనియర్లు, జూనియర్లు అని కాకుండా సీనియర్లు జూనియర్లకు గైడ్‌లా వ్యవహరిస్తూ, స్నేహితులుగా పెద్దన్న పాత్ర పోషిస్తూ, జూనియర్లకు మార్గదర్శకంగా, విద్యార్థులు ర్యాగింగ్ వంటి మహమ్మారికి దూరంగా ఉండాలని, తమ భవిష్యత్

నిర్మాణం కోసం కళాశాలను వినియోగించుకుని ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఎస్పీ కిరణ్ ఖరే పిలుపునిచ్చారు.

సీఐ, ఎస్సైలకు మెమెంటో అందజేస్తున్న ఎస్పీ

పోలీస్ శాఖలో బదిలీలు సహజం

మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్

అక్షర దర్బార్, తొర్రూరు: ప్రభుత్వ శాఖలో పని చేసే పోలీసులకు బదిలీలు సహజమని మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్ అన్నారు. తొర్రూరు సీఐగా విధులు నిర్వహించి బదిలీపై ఖమ్మం కమిషనరేట్ పరిధిలోని కూసుమంచికి వెళుతున్న సీఐ సంజీవ్, తొర్రూరు ఎస్సైగా విధులు నిర్వహించి బదిలీపై ఖమ్మం కమిషనరేట్ పరిధిలోని తిరుమలయాపాలెం వెళ్తున్న ఎస్సై జగదీష్ లను గురువారం మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ శాలువలు, పూల మాలలతో ఘనంగా సన్మానించి మెమెంటో అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ...ఉద్యోగంతో పాటు కుటుంబానికి సమయం కేటాయించాలని, ఏ ప్రాంతంలో పని చేసిన అంకితభావం, క్రమశిక్షణ, బాధ్యతయుతంగా ఉండడం ముఖ్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ జోగుల చెన్నయ్య, డీఎస్పీ తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

అమ్మో మంథని రోడ్డా..

అమ్మో మంథని వైపు రోడ్డా... అది రోడ్డా లేక బురద గుంటనా... నేనైతే ఆ వైపు రాను బాబోయ్.. ఎలాంటి పనులున్నా సరే వాయిదా వేసుకుందాం కానీ ఆ వైపు ప్రయాణం అసలే వద్దు. అభివృద్ధి రోడ్డు పనుల పేరుతో నరకయాతనకు గురిచేస్తున్నారు.. ఈ రోడ్డు లేకున్నా బాగుండు.. ఇది వరకులా గుంతలున్నా ఎలాగోలా వాటి పక్కనుండైనా ప్రయాణించే వాళ్లం. ఇది ఎవరో చెబుతున్న మాట కాదు నిత్యం ఆ ప్రధాన రహదారి మీదుగా ప్రయాణం చేస్తున్న కాటారం సబ్ డివిజన్ మండలాల ప్రజలు చెబుతున్న మాట.

–అక్షర దర్బార్, కాటారం

- గజానికో బురద గుంట
- ఆ మార్గంలో ప్రయాణించాలంటే జంకుతున్న ప్రజలు
- కాటారం పత్తిమిల్లు వద్ద గజానికో బురద గుంత
- నిత్యం ట్రాఫిక్‌జాం తో పాటు ప్రమాదాల బారిన పడుతున్న ప్రజలు
- తూతూ మంత్రంగా పనులు చేసి చేతులు దులుపుకున్న కాంట్రాక్టర్లు

గజానికో బురద గుంత

కాటారం టూ కొయ్యూరు వరకు 7 కిలోమీటర్ల మేర డబుల్‌రోడ్డు నిర్మా ణ పనులకు సుమారు 40 కోట్ల మేర ఫండ్స్ తో ఓ కాంట్రాక్టు సంస్థ దాన్ని దక్కించుకోగా సదరు కాంట్రాక్టర్ మరో సబ్ కాంట్రాక్టర్‌కు ఇచ్చారు.అది డబుల్ రోడ్డు కావడంతో ప్రతి రోజు వందలాది మంది ప్రయాణికులు ప్రయాణిస్తుంటారు.పైగా తాడిచర్ల నుండి చెల్పూర్ కేటీపీపీ కేంద్రానికి వందాలి బొగ్గు లారీలు సైతం నడుస్తుంటాయి.ఈక్రమంలో ప్రయాణికులకు,వాహనాదారులకు ఇబ్బందులు కల్గించకుండా సజావుగా రోడ్డు పనులు చేయాల్సింది ఉండగా సదరు కాంట్రాక్టర్ ఇష్టారాజ్యంగా పనులు చేసి చేతులు దులుపుకున్నాడు.దీంతో కాటారం నుండి మంథని వైపు వెళ్లే ప్రయాణికుల ప్రయాణం నరకప్రాయంగా మారింది. కాటారం పత్తిమిల్లు వద్ద సుమారు 500 మీటర్ల మేర రోడ్డు వేయగా అది బురదమయంగా మారడంతో వాహనాలు దిగబడుతున్నాయి.గజానికో బురద గుంతలు ఏర్పడడంతో అంచనా లేకుండా వస్తున్న టూ వీలర్ వాహనాదారులు అందులో పడి గాయాలపాలవుతున్నారు.ట్రాఫిక్‌జాంతో ప్రజలు పడుతున్న వేదన అయితే అనిర్వచనీయమైనది.చేసేదేం లేక బ్రతుకు జీవుడా అంటూ ఆవైపు దిక్కలేని స్థితిలో ప్రయాణించాల్సి వస్తుందంటూ వాహనాదారులు ,ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

కాంటాక్టర్ ఇష్టారాజ్యంతోనే దుస్థితి

డబుల్ రోడ్డు పనులు చేస్తున్న సదరు కాంట్రాక్టర్ ఇష్టారాజ్యంతోనే ఈ దుస్థితి పట్టిందని ప్రజలు ఆరోపిస్తున్నారు.తూతూ మంత్రంగా పనులు చేస్తూ చేతులు దులుపుకున్నాడని వర్షాకాలం ముందే పనులు చేపట్టినప్పటికి వర్షాల ధాటికి తట్టుకునేలా తాత్కాలిక మట్టిరోడ్డును వేయించలేకపోయాడని చర్చించుకుంటున్నారు. కాగా నిబంధనలకు పాతర వేసిన సదరు కాంట్రాక్టర్ తన అధికార బలంతో శంకరాంపల్లి చెరువుని తవ్వి మట్టిని తీయగా ఆ మట్టిని కూడా అసంపూర్తిగా రోడ్డుపై పోసి పనైపోయిందనుకున్నాడు. దీంతో అటుగా వెళ్తున్న ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కొందరైతే చేసేదేంలేక ఆదివారంపేట మీదుగా ధన్వాడకు వెళ్లి అక్కడి నుండి మంథని వైపు వెళ్తున్నారు.పట్టించుకోవాల్సిన సంబంధిత అధికారులు అటువైపు కన్నెత్తి కూడా చూడడం లేదంటూ ప్రయాణికులు ఆరోపణలు చేస్తున్నారు. సదరు కాంట్రాక్టర్‌ను తప్పించి వేరు కాంట్రాక్టర్‌కు అప్పగించాలని కోరతున్నారు. ఇప్పటికైనా పట్టించుకుని ప్రత్యామ్నాయ మార్గాలు చూసి ప్రయాణం సజావుగా కొనసాగేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

రైతు రుణమాఫీ దేశానికే రోడ్ మోడల్

- కాంగ్రెస్ ప్రభుత్వం మాట నిలుపుకుంది
- భూపాలపల్లి ఎమ్మె ల్యే గండ్ర సత్యనారాయణరావు

అక్షర దర్బార్, మొగుళ్లపల్లి: రైతు రుణమాఫీ దేశానికే రూల్ మోడల్ అని, రైతు సంక్షేమమే తెలంగాణ ప్రభుత్వ ధ్యేయమని భూపాలపల్లి ఎమ్మె ల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. గురువారం మొగుళ్ళపల్లి మండలంలో విస్తృతంగా పర్యటించారు. ముందుగా మండలంలోని ఆకినపల్లి, పెద్దకోమటిపల్లి గ్రామాల్లో నిర్మించిన పల్లె దవాఖానలను ఎమ్మె ల్యే ప్రారంభించారు. ములకలపల్లి గ్రామ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు టై, బెల్ట్ లను అందజేశారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన సీఎంఆర్ఎఫ్ లబ్దిదారులకు చెక్కులను అందజేశారు. అనంతరం మొగుళ్లపల్లిలో నూతనంగా నిర్మించిన పీఏసీఎస్ గోదాంను, కార్యాలయాన్ని రాష్ట్ర సహకార అపెక్స్ బ్యాంకు (టెస్కాబ్) చైర్మన్ మార్నేని రవీందర్ రావు, రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డి, ఇతర ముఖ్య నాయకులతో కలిసి ఎమ్మె ల్యే గండ్ర ప్రారంభించారు. అనంతరం ఇస్సిపేట గ్రామంలో పీఏసీఎస్ గోదాంను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మె ల్యే మాట్లాడుతూ.. ఏకకాలంలో రూ.2 లక్షల రుణమాఫీతో తెలంగాణ దేశంలోనే నెంబర్ వన్ గా నిలిచిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం రుణమాఫీ కార్యక్రమాన్ని అమలు చేసిందని అన్నారు. ధనిక రాష్ట్రాన్ని బీఆర్ఎస్ ప్రభుత్వం అప్పులు ఊబిలోకి నెట్టిందని అన్నారు. గత ప్రభుత్వంలో కేసీఆర్ రూ.7 లక్షల కోట్ల అప్పులు చేశాడని ఆరోపించారు. కష్టకాలంలో ఉండి కూడా సీఎం రేవంత్ రెడ్డి పైసా పైసా పోగేసి రైతు రుణమాఫీ చేయడానికి అహర్నిశలు కష్టపడి పని చేస్తున్నారని అన్నారు.

ఫొటోలకే స్వచ్ఛదనం.. పచ్ఛదనం

- మండలంలో కనిపించని స్వచ్ఛదనం..పచ్చదనం..
- క్షేత్రస్థాయిలో ఆచరణకు నోచుకోని వైనం
- మండల ప్రజల పెదవి విరుపు

అక్షర దర్బార్,కాటారంఃజయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుని చేపట్టిన స్వచ్ఛదనం..పచ్చదనం కార్యక్రమం కనిపించడం లేదు.కేవలం ఫోటోలకే తప్పా ఆచరణలో కనిపించడం లేదని మండల ప్రజలు పెదవి విరుస్తున్నారు.గత ప్రభుత్వం చేపట్టిన పల్లె ప్రగతి కార్యక్రమానికి ధీటుగా ప్రస్తుత ప్రభుత్వం స్వచ్ఛదనం.. పచ్చదనం కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నది. గత ప్రభుత్వానికి ధీటుగా కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిన కాటారం మండల అధికారులు కేవలం ఫోటోలకు ఫోజులిస్తూ మమహా అని ముగిస్తున్నారు. ఐదు రోజుల కార్యక్రమంలో భాగంగా ఈనెల 5వ తేదీ మొదటి రోజు స్వచ్ఛదనం.. పచ్చదనం, 6వ తేదీన వర్షపు నీటి సంరక్షణ, 7వ తేదీన కాలువలు శుభ్రపర్చడం, 8వ తేదీన ఆరోగ్యం,పిచ్చి కుక్కల సమస్యను పరిష్కరించడం 9వ తేదీన ప్రజా సంస్థలు, ప్రజా ప్రదేశాలు శుభ్రపర్చడం వంటి కార్యక్రమాలు అధికారులు చేయించాల్సి ఉంటుంది. అయితే ఇప్పటివరకు నాలుగు రోజుల వరకు కార్యక్రమాలు జరగ్గా ఆయా శాఖల అధికారులు ఫోటో దిగామా.. ఉన్నతాధికారులకు ఫొటో పెట్టి వెళ్లామా అనే రీతిలో కార్యక్రమాలని సాగించినట్లు ప్రజలు చర్చించుకుంటున్నారు. కాటారం మండలంలో మాత్రం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందం మాదిరిగా ఉందని పారిశుధ్యం పడకేయగా తీసుకోవాల్సిన చర్యలు మాత్రం శూన్యం.పలుచోట్ల మిషన్ భగీరథ లీకేజీలు ఉండగా వాటిని పట్టించుకున్న నాథుడే లేడు. ఇక వర్షానికి రోడ్లపై నిలుస్తున్న నీరు కాల్వల్లా దర్శనమిస్తుండగా బ్లీచింగ్ పౌడర్ చల్లట్లేదు. ఇక ఆరోగ్యం విషయానికొస్తే సంబంధిత ప్రాథమిక ఆర్యోగ కేంద్ర వైద్యులు పట్టించుకోవట్లేదని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. మొత్తంగా కాటారం మండలంలో స్వచ్ఛదనం.. పచ్చదనం కార్యక్రమాన్ని అధికారులు అట్టర్ ప్లాఫ్ చేసినట్లుగా ప్రజలు భావిస్తున్నారు. జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మ స్వచ్ఛదనం..పచ్చవనం కార్యక్రమంపై ఎలాంటి రివ్యూ తీసుకుంటారో వేచిచూడాల్సి ఉంది.

నగదు దోపిడీపై అధికారుల చర్యలేవి..?

- ఫోర్జరీ సంతకాలతో ఓ ఖాతాదారుడి ఖాతాల్లో నగదు మాయం...!
- కింది స్థాయి నుంచి జిల్లా స్థాయికి ఫిర్యాదులు వెళ్లినా చర్యలు మాత్రం శూన్యం...
- ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఘటన....
- పత్రికలలో కథనాలు వచ్చిన స్పందించని వైనం...
- సొసైటి అక్రమాలపై సమగ్ర విచారణ చేయాలంటున్న రాజకీయ పక్షాలు....

అక్షర దర్బార్/వరంగల్ : అన్నదాతలకు అండగా ఉండాల్సిన వారే.. అడ్డదారులు దొక్కుతూ.. నిలువుదో పిడి చేస్తున్నారు. సహకార బ్యాంకుల్లోనే సాయం అందుతుందని వస్తే.. సర్వం దోచేస్తున్నారు.ఎవరి కక్కుర్తి మూలాన జరుగుతుందో కానీ.. ఖాతాదారులు తీవ్ర స్థాయిలో నష్టపోతున్నారు.ఒక్కరు చేశారా.. ఇద్దరు చేశారా.. అనే దానికంటే.. నష్టపోయిన బాధితుల వ్యథలే ఎక్కవగా ఉన్నాయి.ఖతాదారుల అకౌంట్‌లో నుంచి నగదు మాయం అయిన ఘటన.. మహబూబా బాద్ జిల్లా కేసముద్రం మండలంలోని ఓ సొసైటీ బ్యాంకులో చోటు చేసుకుంది.ఓ ఖాతాదారుడు సొసైటీ సహకార బ్యాంకులో ఖాతాదారుడు.. తాను సేవింగ్స్ కూడా ఆ ఖాతాలో తరుచూ చేస్తున్నాడు.అవసరమైన ప్పుడు.. సేవింగ్ అకౌంట్‌ని తన అవసరాలకు విని యోగిస్తున్నాడు.కాయ కష్టం చేసుకుంటూ తనకు వచ్చిన దానిలో కొంత సొసైటీ బ్యాంకు ఖాతాలోనే కొంత మొత్తాన్ని జమచేసుకున్నాడు.సుమారు 20లక్షల రూపాయల వరకు ఖాతాలో నిల్వ ఉంచాడని సమాచారం.అయితే ఇంత వరకు మంచిగానే ఉన్నా ఆ ఖాతాదారుని ఖాతా నుంచి సొసైటీ బ్యాంకు కు సంబంధించిన ఉద్యోగులు సదరు ఖాతాలోని నగదును అడ్డదారుల్లో కాజేసారు.సదరు ఖాతాదారుడికి తెలియ కుండా.. అడ్డదారుల్లో ఫోర్జరీ సంతకాలు చేసి నగదు దోపిడీకి పాల్పడ్డారు. 16.12.2020 నుండి 29.08.22 మధ్య కాలంలో.. సుమారు రూ.19 లక్షలను ఓ ఖాతా దారుడి అకౌంట్‌లో నుంచి మాయం చేశారు.ఆల స్యంగా పసిగట్టిన ఖాతాదారుడు.. సొసైటీ బ్యాంక్ అధి కారులను నిలదీస్తే.. డొంకతిరుగుడు సమాధానాలు చెప్తున్నారు. దీంతో.. ఆ ఖాతాదారుడు.. మీడియాను సైతం ఆశ్రయించాడు.పత్రికా కథనాలు వచ్చినా.. ఖాతా దారుడికి న్యాయం జరగలేదు.చర్యలు తీసుకోవాల్సిన

అధికారులు చూసి చూడనట్టు వదిలేస్తున్నారు.నేటికి ఆయనకు నగదు బదిలీ చేయలేదు.తప్పుడుదారులు తొక్కిన వారిపై చర్యలు తీసుకోకుండా నేటికి సంబంధిత ఉన్నతాధికారులు తాత్సారం చేస్తున్నారు.దీంతో.. సదరు ఖాతాదారుడు.. జిల్లా డీసీఓకి గత ఏడాది 30.10.2023న ఫిర్యాదు చేశాడు.అయినా ఆ ఖాతాదారుడికి ఎలాంటి న్యాయం జరగలేదు.ఇక ఫోర్జరీ చేసి మరి నగదు డ్రా చేసిన దొంగలు బయటపడలేదు.. నష్టపోయిన సొసైటీ బ్యాంకు లోని ఖాతాదారుడి పరిస్థితి నేడు ఆగమ్యగోచ రంగా మారింది.

- అసలు ఆ సొసైటీలో ఏం జరుగుతోంది...?

ఓ ఖతాదారుడు ఘటనే ఇలా ఉంటే.. మిగతా రైతుల పరిస్థితి ఏంటని అనుమానాలకు తావిస్తోంది.చర్యలు తీసుకోవాల్సిన అధికారులు ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారు.? ఒక ఖాతాల్లో నగదు ఫోర్జరీ సంతకాలు చేసి డ్రా చేసేంత స్వేచ్ఛ.. పై స్థాయి అధికారుల ప్రమేయం లేకుండానే జరిగిందా ?,ఇలాంటి ఘటనలో ప్రతిసారి చిన్నస్థాయి ఉద్యోగులే బలి అవుతున్నారు అనే విమర్శలు ఆ సొసైటీ బ్యాంక్‌పై ఉన్నాయి. అసలు సొసైటీలో ఈ వైఖరి ఎందుకు.?, సొసైటీ చైర్మన్ ప్రేక్షక పాత్రే పోషిస్తున్నారా.. లేక చైర్మన్‌కు కూడా ఈతతం గంలో పాలు ఉందా ? అనే అనుమానం కలుగు తోంది.ఒక్కరు కాదు ఇద్దరు కాదు.. దీనిపై నిస్పక్షపా తంగా విచారణ జరిపితే.. డొంక కదలుతోందని,అసలు తిమింగలాలు బయటికి వస్తాయి.కానీ.. విచారణ చేప ట్టేందుకు జిల్లా అధికారులు,రాష్ట్రస్థాయి అధికారులు కదలడం లేదు. ఇదిగో పులి అంటే అదిగో మేక అన్న చందంగా.. చర్యల వ్యవహారశైలి మారింది.వస్తారు... చర్యలు తీసుకుంటారు.. బాధితులకు న్యాయం చేస్తారని వినపడటమే కానీ.. వాస్తవరూపంలో అది కార్యరూపం దాల్చడం లేదు.

ఉన్నతస్థాయి కమిటీతో విచారణ....

పైస్థాయి అధికారుల ప్రమేయం లేకుండా ఖాతాదారుల ఖాతాల్లోని నగదు అడ్డదారుల్లో మాయం కాదని, నిజాలు నిగ్గు తేలాలంటే.. అవసరమైతే ఉన్నతస్థాయి కమిటీతో ఎంక్వయిరీ చేయించాలని ఖతాదారుడు డిమాండ్ చేస్తున్నారు. కాయా కష్టం చేసిన రైతుకు అండగా నిలిచి ఆసరాగా ఉండాల్సిన సొసైటీ బ్యాంకు.. ఇవాళ ఖాతాదారులను నిట్టనిలువునా దోపిడి చేసే సంస్థగా మారిందనే విమర్శలు గట్టిగానే వినిపిస్తున్నాయి.చర్యలు తీసుకోవాల్సిన అధికారులు చోద్యం చూస్తున్నారు. బాధితులు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినా..అడుగు ముందుకు పడటం లేదు.జిల్లా స్థాయి అధికారులు సైతం ప్రేక్షకపాత్ర వహి స్తున్నారు. పోలీసులకు ఫిర్యాదు చేసినా సివిల్ కేసు అని పట్టించుకోని పరిస్థితి.కలెక్టర్ ఇన్వాల్వ్ అయినా.. సమస్య పరిష్కారం కాని వరకు చేరింది.రాష్ట్రస్థాయి ఉన్నతాధికారుల దృష్టికి పోతే కానీ.. ఇలాంటి సమస్యల పరిష్కారం కాదేమోనని బాధిత ఖాతాదారుడు చెప్తున్న పరిస్థితి... మరి ఇప్పటికైనా అధికారులు స్పందించి ఆ ఖాతాదారుడు ఖాతాలో మాయమైన నగదును ఎవరైతే మాయం చేశారో వారి వద్ద నుంచి వసూలు చేసి ఆ ఖాతాదారుడికి అప్పగించాలని ఈ సందర్భంగా ఖాతా దారుడు వేడుకుంటున్నారు.. మరి ఆ దిశగా అధికారుల అడుగులు పడతాయా లేదా వేచి చూడాల్సిందే మరి....

నిరాదరణకు గురైన ఆలయాల పునరుద్ధరణ

- రాష్ట్ర దేవదాయ, రెవెన్యూ శాఖల ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్యర్
- దేవదాయ, సమాచార పౌర సంబంధాల శాఖ కమిషనర్, కలెక్టర్ తో కలసి కోటలోని గుళ్ల పరిశీలన
- దేవాలయాల పునరుద్ధరణకు నిపుణులతో కమిటీ
- శంభునిగుడిలో కళ్యాణ మండపానికి ప్రతిపాదనలు పంపండి

అక్షర దర్బార్, ఖిలావరంగల్: ఖిలా వరంగల్ లోని శతాబ్దాల చరిత్రగల నిరాదరణకు గురైన ఆధ్యాత్మిక తకు సాక్షులుగా నిలిచే దేవాలయాల పునరుద్ధరణకు చర్యలు తీసుకుంటామని రాష్ట్ర దేవదాయ, రెవెన్యూ శాఖల ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్యర్ అన్నారు. గురువారం ఆమె రాష్ట్ర దేవదాయ, సమాచార పౌర సంబంధాల శాఖ కమిషనర్ హనుమంతరావు, వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, కేంద్ర,

రాష్ట్ర పురావస్తు శాఖ అధికారులతో కలసి వరంగల్ కోటలోని మండలమ్మ గుడి, నేల శంభుని గుడి, త్రికు టాలయాలను పరిశీలించారు. శంభుని గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయ పరిసరా లను పరిశీలించారు. దేవాలయంలో కళ్యాణ మండపం ఏర్పాటుకు వెంటనే ప్రతిపాదనలు పంపిం చాలన్నారు. అనంతరం హనుమకొండలోని హరిత కాకతీయ హోటల్ లో కమిషనర్ హనుమంతరావు, హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు ప్రావీణ్య, డాక్టర్ సత్య శారద, జిల్లా అటవీ శాఖ అధికారి అనుజ్ అగర్వాల్ తో కలిసి ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్యర్ వరంగల్ కోటలో శిథిలావస్థలో ఉన్న గుళ్లను పునరుద్ధరణ చేయుటకు సాధ్యాసాధ్యాలపై కేంద్ర, రాష్ట్ర పురావస్తు శాఖ, సంబంధిత శాఖల అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్య మాట్లాడుతూ రాష్ట్ర దేవాదాయ అటవీ పర్యావరణ శాఖ మంత్రి వరంగల్ కోటలోని కాకతీయుల కాలం నాటి గుళ్లను భక్తులు దర్శనం చేసుకునేలా పునరుద్ధరణకు చర్యలు తీసుకోవాలని ఆదేశించిన మేరకు ఖిలా వరంగల్ కోటలోని దేవాలయాలను క్షేత్రస్థాయిలో సందర్శించి పరిసరాలను అధికారులతో కలిసి పరిశీలించడం జరి గిందన్నారు. కేంద్ర పురావస్తు శాఖకు సంబంధించిన 14 గుళ్లు, ఒక రాష్ట్ర పురావస్తు శాఖకు సంబంధిం చిన దేవాలయం ఉందని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, ఏఎస్ఐ డిఈ చంద్రకాంత్, ఏఈ కృష్ణ చైతన్య, జేసీ ఏ మల్లేశం, రాష్ట్ర పురావస్తు శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ మల్లు నాయక్, ఇంటెక్ కో కన్వీనర్ ప్రొఫెసర్ పాండురంగా రావు, దేవాదాయ శాఖ సహయ కమిషనర్ సునీత, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

కాటారంలో గంజాయి మూఠా అరెస్ట్..

అక్షర దర్బార్, కాటారం : నిషేధిత గంజాయి రవాణాకు పాల్పడుతున్న ముఠాను కాటారం పోలీసులు అరెస్ట్ చేశారు. కాటారం పోలీస్ స్టేషన్ లో ఇంచార్జ్ సీఐ రామచం దర్ రావు గురువారం వివరాలను వెల్లడించారు. సీఐ గారు తెలిపిన వివరాల ప్రకారం.. కాటారం పోలీస్ వారికి వచ్చిన నమ్మ దగిన సమాచారం మేరకు కొందరు వ్యక్తులు అక్రమంగా నిషేధిత గంజాయి రవాణా చేస్తున్నట్టు సమాచారం రాగ కాటారం ఎస్సై మ్యాక అభినవ్ తన సిబ్బంది తో కాటారం మండలంలోని ఇండియన్ ఆయిల్ పెట్రోల్ పంపు సమీపంలో ఆదివారంపేట మూల దగ్గర తెల్లవారుజామున 5:00 గంటలకు మాటు వేసి వుండగా కాటారం గ్రామానికి చెందిన దుర్గం నంద కిషోర్ అనే వ్యక్తి అదే కాటారం గ్రామానికి చెందిన కడారి కార్తీక్,మారుపాక రిశ్వంత్, మెరిజాల రోహిత్, జక్కు రాజేష్, బయ్యారం గ్రామానికి చెందిన జగజంప్పుల విష్ణు, కొత్తపల్లి గ్రామానికి చెందిన పెద్ది నిఖిల్ రాజ్ అనే వ్యక్తులకు తన వెంట తెచ్చిన నిషేధిత గంజాయి ఇస్తుండంగా కాటారం పోలీస్ వారు చాకచక్యంగా పట్టుకున్నారు. వారి దగ్గర నుండి 1.8 కేజీల నిషేధిత గంజాయి పోలీస్ వారు స్వాధీనం చేసుకున్నారు.